


# ఆ పాపం ఎవరిది?

- కోతులకు ఆహారం వేయడం పుణ్యమా... శాపమా..!
- రోడ్లపై ముత్యువాత పడుతున్న వానరులు
- జంతు ప్రేమ పేరుతో ప్రచారం కోసం పాకులాటలు
- పరాన్న జీవులుగా మారుస్తున్న వన్యప్రాణులు

**గుమ్మడిదల నర్సాపూర్ ప్రధాన రహదారి గుండా వన్యప్రాణులకు ఆహారం వేసిన వారికి పుణ్యమా శాపమా అన్న పరిస్థితి ఎదురవుతుంది. నిజానికి ఇది పుణ్యమా వన్యప్రాణులకు శాపమా అన్న కోణంలో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా అడవుల పై ఆధారపడి జీవించే వానరులు( కోతులు ) ప్రస్తుతం ఎక్కడ చూసినా పరాన జీవులుగా మారి రోడ్డు పక్కన ఎదురుచూస్తూ బతుకుతున్నాయి. ఎవరో వస్తారని ఏదో చేశారని ఎదురు చూస్తూ మోసపోతున్నాయి. వాటి సభావాన్ని కోల్పోతున్నాయి. రోడ్డు ప్రమాదాల గురై మృత్యువాత పడుతున్నాయి. దీనంతటికీ కారణం ఏమిటి? ఆ పాపం ఎవరిది?**

**(సిరి న్యూస్ గుమ్మడిదల)**

సర్వ ప్రాణ కోటిని కాపాడే ఈ పకృతి మా ధర్మాన్ని పాటించినంతవరకు పకృతి సమతుల్యంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ప్రధానంగా ప్రతి జీవి తన మనుగడ కోసం ఆహారాన్ని తయారు చేసుకుంటారు. గుమ్మడిదల నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన ప్రతినిత్యం కోతుల కోసం ఆహారం వేయడం అలవాటు చేసుకున్నారు. వారికి పుణ్యం వస్తుందని ఆలోచనతో రోడ్డు వెంబడి పోతున్నప్పుడు కోతులకు ఆహారం వేస్తున్నారు. అది ఎన్నో రకాలుగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డుపైన ఆహారం వేయడం మూలాన ఎక్కడో ఉన్న కోతులు రోడ్డును దాటుకుంటూ వస్తున్నాయి. గుంపులు గుంపులుగా ఒకచోట జమ కావడం మూలాన వెనుక నుండి వచ్చే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కోతులకు ఆహారం వేసే వాహనదారులు ఒక్కసారి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## రోడు ప్రమాదంలో మృత్యువాత పేడుతున్న వానరులు

నిత్యం కోతులు రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నాయి. ఎందుకిలా జరుగుతుందని ఆలోచిస్తే ప్రధాన రహదారి గుండా ప్రయాణించేవారు. తమ కుటుంబాలతో సహా వెళ్లేటప్పుడు వానరాలకు ఆహారాన్ని కొంత తీసుకొని వెళ్లి వేయడం ఫ్యాషన్ గా చేసుకుంటున్నారు. దీనితో వానరులు జన సంచారం వైపు ఆసక్తిగా చూస్తున్నాయి. కొందరు వానరులకు ఆహార వేస్తూ సెల్ఫీలు ఫోటోలు దిగుతూ ప్రచారంకు వినియోగించుకుంటున్నారు కానీ వీళ్లు రోడ్డుపైన ఆహారం వేయడం వల్ల వాహనాల రద్దీతోపాటు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయి.

## కోతిని తప్పించిన కారు – నలుగురు మృతి

వాహనాలు వస్తుండడంతో రోడ్ల వెంబడి కి కోతులు వస్తుంటాయి కోతి కారు కింద పడుతుందని తప్పించబోయి ఎదురుగా వస్తున్న రెండు ఆటోలను ఢీకొట్టడంతో అందులో ఉన్న నలుగురు ఒకేసారి మృత్యువాత పడ్డారు. ఒక కోతి కోసం నలుగురి ప్రాణాలను తీయవలసిన పరిస్థితి వచ్చింది. రోడ్డుపై కోతులకు ఆహారం వేయకపోతే ఈ ప్రమాదం జరిగేది కాదు. నిత్యం రోడ్డుపైన ఆహారం వేయడం మూలాన వాహనాలు వస్తున్నాయంటే కోతులు వాటిని చూసుకుంటూ రోడ్డుపైన రావడం మూలాన ఎదురుగా వచ్చే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు కావడంతోపాటు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఆహారం వేయడం వాటి పాలిట శాపమా పుణ్యమా అన్న అంశాన్ని ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పేరుకు మాత్రమే అటవీశాఖ జరిమానా

కోతులకు రోడ్డుపైన ఆహారం వేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా ఆహారం వేసినట్లయితే వారికి 25 వేల రూపాయలు జరిమానా విధించబడునని రోడ్డు వెంబడి బోర్లు వేయడం వరకు మాత్రమే నిలిచింది. నిత్యం ఎంతోమంది కోతులకు ఆహారం వేస్తున్న అటవీ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వివరిస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న అటవీ శాఖ అధికారులు మాత్రం చలనం కనిపించడం లేదు. ఈ విషయమై అధికారులు తగు చర్యలు తీసుకొని రోడ్డుపై కోతులకు ఆహారం వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



# ఫీజుల మోతతో తల్లిదండ్రుల బేజారు

- కెసిఆర్ హామీ ఇచ్చిన కేజీ టు పీజీ ఉచిత విద్య ఏది..?
- డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్

**సిద్దిపేట జిల్లా, జూన్ 18 (సిరి న్యూస్)** ఇష్టారీతిగా ప్రైవేట్ పాఠశాలలు సిద్దిపేటలో వెలిశాయని,ఫీజుల మోతతో తల్లిదండ్రుల గుండెలు గుబేలు అంటున్నాయని డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి షాబుద్దీన్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని తన వార్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల పుట్టగొడుగుల్లా ప్రైవేట్ పాఠశాలలు సిద్దిపేటలో పుట్టుకొచ్చాయని,ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ప్రవేటు పాఠశాలలకు అండగా గత ప్రభుత్వం కొమ్ము కాసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పిల్లలకు నోటి నిండా సన్నబియ్యంతో ముద్ద అందిస్తున్నామని,కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని చెప్పి ఆ పథకాన్ని అటకెక్కించారని,ఆ తరువాత ప్రైవేటు పాఠశాలల వద్ద మూటలు తీసుకొని,ప్రైవేట్ పాఠశాలలకు ఇస్తారీతిన ఫీజులు వసూలు చేసుకోవచ్చని చెప్పి, తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వందేనని మండిపడ్డారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి ఈ విషయంపై అవగాహన లేకుండా పేరుకే విద్యాశాఖ మంత్రిగా పని చేశారని,సిద్దిపేట నియోజకవర్గంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ఈ ప్రైవేట్ పాఠశాలలకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు అండదండలు లేవా అని ప్రశ్నించారు. సిద్దిపేట పట్టణంలోనే కాకుండా పరిసర ప్రాంత గ్రామాల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు ఇస్తారీతిగా వెలిశాయని,ఈ చర్యల వల్ల ప్రభుత్వ పాఠశాలల మనుగడ లేకుండా పోయిందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల తీరుపై ఖచ్చితంగా ఇంచార్జ్ మంత్రి,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ వార్డ్ నెంబర్ మెరుగు రాజు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గుడ్ల అనిల్ పాల్గొన్నారు.

# భూ సమస్య దరఖాస్తు పరిష్కారానికి కృషి చెయ్యాలి

**సిద్దిపేట జిల్లా, జూన్ 18 (సిరి న్యూస్)** భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కట్ట హేమావతి కోరారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని తడకపల్లి గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి, పరిష్కరించాలని,వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని,రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోని,భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. రెవెన్యూ గ్రామంలో రైతులు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ భూమి తదితర భూమి పూర్తి వివరాలతో విలేజ్ ప్రొఫైల్ తయారు చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

